


Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 345 | హైదరాబాద్ | బుధవారం 27 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## సామాన్యుల జీవితాలు మెరుగవ్వాలి

3




## బంగ్లాదేశ్‌లో హిందూ నేత కృష్ణదాస్ అరెస్ట్

3



## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి : మల్లికార్జున్ ఖర్గే




# దేశమే ముందు!

**ఆ భావనే రాజ్యాంగ స్ఫూర్తిని సజీవంగా ఉంచుతుంది: మోదీ**

**సుప్రీం కోర్టులో ఘనంగా రాజ్యాంగ వజ్రోత్సవ వేడుకలు**

**దేశ పరివర్తనలో రాజ్యాంగం దోహదం: సీజేఐ జస్టిస్ ఖన్నా**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ,)**

'దేశమే ముందు' అనే భావన మన రాజ్యాంగ స్ఫూర్తిని శతాబ్దాల తరబడి సజీవంగా ఉంచుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మంగళవారం సుప్రీంకోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. పౌరులందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగానికి, రాజ్యాంగ అసెంబ్లీ సభ్యులకూ గౌరవంగా తలవంచి నమస్కరిస్తున్నానని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్గదర్శక జ్యోతిగా ప్రధాని అభివర్ణించారు. దేశ ప్రతి అవసరాన్ని, ఆకాంక్షను రాజ్యాంగం నెరవేర్చిందన్నారు. ముంబై ఉగ్రదాడి(26/11)లో ప్రాణాలు కోల్పోయినవారికీ ఈ సందర్భంగా ప్రధాని నివాళులర్పించారు. బీజేపీ పాలనలో ఉగ్రవాదంపై పోరులో భారత నిబద్ధతను మోదీ తెలియజేశారు. 'భారత భద్రతను సవాలు చేస్తున్న ఏ ఉగ్రవాద సంస్థ అయినా తగిన మూల్యం చెల్లించుకుంటుందనే దేశ దృఢ

- మిగతా 2వ పేజీలో

**మామునూరు**

# విమానాశ్రయ పనులకు అనుమతి ఇవ్వండి

**వరంగల్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సహకరించండి**

**పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌లు మంజూరు చేయండి**

**కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి వినతి**



**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

హస్తిన పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో వరుస భేటీలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బాపూఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ పీస్), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పారిశ్రామిక, రవాణాభివృద్ధికి కృషి**

అంతకు ముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, కడియం కావ్యతో కలిసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం భేటీ అయ్యారు. ఈ భేటీలో భాగంగా తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, ప్రజలకు రవాణా వసతుల మెరుగునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన నో అబ్జక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ)ను రాష్ట్ర ప్రభుత్వం

- మిగతా 2వ పేజీలో

## రేవంత్ రెడ్డి.. నీ లెక్క లుచ్చా పనులు చేసి.. కాళ్లు ఒత్తే అలవాటు నాకు లేదు: కేటీఆర్




**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

తాము అదానీని అసలు ఎంకరేజ్ చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నీ లెక్క లుచ్చా పనులు చేసి.. ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు తనది కాదని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఫ్రస్ట్రేషన్‌లో తనను తిడుతున్నావ్ సరే తనకు ఏమీ ఫరక్ పడదన్నారు. ప్రశ్నిస్తే తాను సైకోనా అని ప్రశ్నించారు. కొండారెడ్డిపల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావ్. మరి నువ్వు శాడిస్ట్ వా అని నిలదీశారు. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివని ఫైరయ్యారు. ఏం చేస్తావో చేసుకో, తాము నీకు భయపడేవాళ్ల కాదన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. 'మృత్యువుతో పోరాడి చనిపోయిన శైలజకు సంతాపం. గురుకులాల్లో చనిపోయిన

- మిగతా 2వ పేజీలో



# కాంగ్రెస్‌పై ముప్పేట దాడి..

**గ్యారెంటీలపై బీఆర్ఎస్.. బీజేపీ గరం..గరం**

**మహారాష్ట్ర ఓటమితో మరింత దూకుడు కాంగ్రెస్‌పై పెరిగిన విమర్శానస్త్రాలు**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమి తెలంగాణ కాంగ్రెస్‌పై విమర్శలకు కారణమవుతోంది. అక్కడి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లను మాత్రమే గెలుచుకోవడంతో తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలకు కొత్త అస్త్రం దొరికినట్లు అయింది. ఈ ఎన్నికల్లో మహా కాంగ్రెస్ పలు గ్యారెంటీలను వాగ్దానం చేసింది. తాము గెలిస్తే అన్ని సంక్షేమాలే అని ప్రకటించింది. ఇక సీఎం రేవంత్‌రెడ్డి సైతం మహారాష్ట్ర ప్రచారంలో తెలంగాణ ఆరు గ్యారెంటీలు అమలు చేశామనే చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీచే సెప్టెంబర్ 17 2023 లో మేమిచ్చిన హామీలను తెలంగాణలో అమలు చేశామని రేవంత్ అన్నారు. మహారాష్ట్రలో ప్రధాని మోదీ తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. మోదీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే..మేం నిజాలు చెబుతూనే ఉంటాం..అందుకే నేను మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల అమలుపై నిజాలు చెప్పడానికి ఇక్కడకు వచ్చా న్నారు. తెలంగాణలో 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు మాఫీ చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 50

- మిగతా 2వ పేజీలో

# బీఆర్ఎస్ బాస్ ఎక్కడ?



**తెర వెనుక వ్యూహాలు పన్నుతున్న కేసీఆర్**

**కేడర్‌ను ఉత్తేజం చేసేందుకు కార్యక్రమాలు**

**దీక్షా దివస్ నుంచి మరింత స్పీడ్‌గా..**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

అధికారంలో లేకపోయినా.. ఇటు అధికార కాంగ్రెస్‌కు.. అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టార్గెట్‌గా మారారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ జనంలోకి రాకపోవడంతో ఆయన ఎలాంటి వ్యూహాలు పన్నుతున్నారనే విషయంపై మల్లగుల్లాలు పడుతున్నారు. సీఎం రేవంత్ అయితే, ఏకంగా ఆయనను రెచ్చగొట్టి జనంలోకి తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా బీఆర్ఎస్ అధినేత మౌనం అటు సొంత పార్టీలోనూ.. ఇటు రాష్ట్ర రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. అయితే ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలనే గులాబీ బాస్ సైలెంట్‌గా ఉంటున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయిన కేసీఆర్ పార్టీ కేడర్‌ను ఉత్తేజం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 29న దీక్షా దివస్‌తో బీఆర్ఎస్ అధికార పార్టీని మరింత ఇరుకున పెట్టేందుకు వ్యూహం పన్నుతున్నట్లు సమాచారం. ఆ రోజు నుంచి జిల్లా పార్టీ ఆఫీసులో పార్టీ కార్యక్రమాల నిర్వహణ మొదలు పెట్టేలా కార్యాచరణ సిద్ధం చేసింది. దీక్షా దివస్ కు ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు బీఆర్ఎస్ రెడీ అవుతోంది. మరో నాలుగేళ్ల పాటు ప్రతిపక్ష పార్టీగా చురుగ్గా వ్యవహరించాలంటే పార్టీ కేడర్ ను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పార్టీ సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా కార్యాలయాల ద్వారా ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు మొదలు పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, వరంగల్ మినహా దాదాపు అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందే వీటిని ప్రారంభించినా.. నిర్వహణ లోపంతో అవి నామ మాత్రంగానే మిగిలిపోయాయి. ఇప్పుడు వాటన్నింటిని యాక్టివేట్ చేయాలనే వ్యూహాలు రచిస్తోంది బీఆర్ఎస్. ఇక మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన

- మిగతా 2వ పేజీలో



## నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అధ్యక్ష కార్యదర్శులుగా కె.రాజేందర్ రెడ్డి,మాడిశెట్టి గోపాల్

**కరీంనగర్,నవంబర్ 26:-**

ఎల్ఐసి కరీంనగర్ డివిజన్ పరిధిలోని భారతీయ మజ్దూర్ సంఘ అనుబంధ సంస్థ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కే రాజేందర్ రెడ్డి, మాడిశెట్టి గోపాల్ లు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ఫిలిం భవన్ లో జరిగిన ఆర్గనైజేషన్ సర్వసభ్య సమావేశంలో రెండేళ్ల పదవీ కాలానికి గాను వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం. రవి కిరణ్, ఉపాధ్యక్షులుగా బి. రాజయ్య, పి.మధునయ్య, జాయింట్ సెక్రటరీలుగా పి అనిల్ కుమార్, పి చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు. సలహాదారులుగా సదాశివరావును ఎన్నుకున్నారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ అఖిలభారత ఉపాధ్యక్షులు హెచ్ ఎస్ రమేష్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి పాటుపడుతూ దేశాభివృద్ధి కోసం పనిచేసే ఏకైక సంస్థ బిఎంఎస్ అని అన్నారు. పెన్షనర్లకు సంబంధించిన అపరిష్కృత సమస్యల కోసం సంస్థ నిరంతరం పని చేస్తుందని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ సికింద్రాబాద్ మెట్రో డివిజన్ల అధ్యక్షులు అశోక్ రావు మాట్లాడుతూ దేశాన్ని, మన విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, కరీంనగర్ పూర్వ ఉమ్మడి జిల్లాల ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బాస్ ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

నవంబర్ 29న ప్రతి ఏడాది గులాబీ పార్టీ దీక్షా దివస్ గా నిర్వహిస్తోంది. దీక్షా దివస్‌ను ఇప్పుడు కేంద్ర స్థాయిలో కేడర్ ను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. దీక్షా దివస్ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం వంటి కార్యక్రమాలను పార్టీ నిర్వహించబోతున్నట్లు సమాచారం.

## దేశమే ముందు!

(మొదటి పేజీ తరువాయి)

సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నాను' అన్నారు. జమ్మూకశ్మీర్‌లోనూ ఇప్పుడు రాజ్యాంగం పూర్తిగా అమలవుతోందని, తొలిసారిగా అక్కడ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని మోదీ చెప్పారు. ఎమర్జెన్సీ సహా గత 75 ఏళ్లలో అనేక సవాళ్లను రాజ్యాంగం ఎదుర్కొందని వివరించారు. 75వ రాజ్యాంగ దినోత్సవం దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. రాజ్యాంగం ఒరిజినల్ కాపీలో సీతారాముల చిత్రాలున్నాయని, ఆ చిత్రాలు భారతీయ సంస్కృతికి ప్రతీకలని, అవి మనకు మానవీయ విలువలను గుర్తుచేస్తుంటాయని మోదీ చెప్పారు. ఆ విలువలే నేటి భారత విధానాలు, నిర్ణయాలకు పునాది అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా మాట్లాడుతూ భారతదేశం బలమైన ప్రజాస్వామ్యంగా పరివర్తన చెందడంలో రాజ్యాంగం దోహదపడిందని చెప్పారు. దేశ విభజన అనంతర భయానక పరిస్థితులు, నిరక్షరాస్యత, పేదరికం నుంచి పరివర్తనాత్మక ప్రయాణంతో నేడు ఆత్మనిర్భరత కలిగిన దేశంగా భారత్ మారిందన్నారు. అనంతరం అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి, సీనియర్ న్యాయవాది కపిల్ సిబ్బల్ తదితరులు ప్రసంగించారు.

## రేవంత్ రెడ్డి.. నీ లెక్క లుచ్చా పనులు చేసి.. కాళ్లు ఒత్తే అలవాటు నాకు లేదు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

8 మంది విద్యార్థుల మృతికి సంతాపం. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి. ఇవి ప్రభుత్వం చేసిన హత్యలే. గురుకులాల్లో పరిస్థితులపై రేవంత్ ఇప్పటివరకు సమీక్ష జరపలేదు. ఆందోళనలో ఉన్న లక్షలాది మంది గురుకుల విద్యార్థుల కుటుంబాల తరపున రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని తప్పకుండా నిలదీస్తాం, చీల్చి చెండాడుతాం. విద్యార్థులు నిబ్బరంగా ఉండాలి. ఎవరికి అవసరమైనా బీఆర్ఎస్‌ను సంప్రదించండి. విద్యార్థులను బీఆర్ఎస్ కాపాడుతుంది. రాహుల్ తిట్టినందుకు రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో మాట్లాడారు. చిట్టినాయుడికి చిప్ దొబ్బినట్లు అనిపిస్తున్నది. అదానీతో బీఆర్ఎస్ అనుబంధం ఉందని రేవంత్ ఆరోపించాడు. జాతీయ రహదారుల ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా?. రక్షణ శాఖ ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉంటాయా?. ఎంపీగా పనిచేసినోడికి ఈ మాత్రం తెలియదా?. 700 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ల ప్రాజెక్టు కూడా కేంద్రానిదే. డ్రైపోర్ట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తారు. కేంద్రం అనుమతి ఇస్తే డ్రైపోర్టు నిర్మాణం జరుగుతుంది.మైక్రోసాఫ్ట్ నుంచి రెండు దశల్లో ఒకసారి రూ. 15 వేల కోట్లు%ొ%. రెండోసారి రూ. 16 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. కానీ ఈ ముఖ్యమంత్రి మాత్రం అది అదానీ డేటా సెంటర్ అని రిలీజ్ చేశాడు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ పెట్టుబడిని అదానీ డేటా సెంటర్ అని తప్పుడు ప్రచారం చేశారు. నీకు సబ్జెక్ట్ తెలియక ఏదీ పడితే అది మాట్లాడితే రాష్ట్ర గౌరవం మంటకలుస్తుంది. గతంలో కూడా విప్రో ఛైర్మన్ సత్య నాదెళ్ల అంటూ నవ్వుల పాలు అయ్యావ్. మైక్రోసాఫ్ట్ వచ్చాక అమెజాన్ వచ్చింది. ఆమెజాన్ రూ. 36 వేల కోట్లు పెట్టుబడులు పెట్టింది. మొత్తం రూ. 67 వేల కోట్ల విదేశీ పెట్టుబడులను మేము తీసుకొచ్చాం. నేను అదానీని కలిశాను అని ఫోటో రిలీజ్ చేశాడు. బరాబర్ దావోస్‌లో కలిశాను. ఆ ఫోటోను నేనే నా ట్విట్టర్‌లో పెట్టాను. నీలాగా ఇంటికి పిలిపించుకుని నాలుగు గంటలు రహస్యంగా కలవలేదు, కోహినూర్ హోటల్‌లో కాళ్లు పట్టుకోలేదు. నాకు నీలాగా లుచ్చా పనులు చేసే అలవాటు లేదు. ఏదీ చేసిన బజాప్తా చేస్తా. అదానీ మేము అసలు ఎంకరేజ్ చేయలేదు. నీ లెక్క లుచ్చా పనులు చేసే.. ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు నాది కాదు. ఫ్రస్టేషన్‌లో నన్ను తిడుతున్నావ్ సరే నాకు ఏమీ ఫరక్ పడదు. ప్రశ్నిస్తే నేను సైకోనా?. కొండారెడ్డి పల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావ్. మరి నువ్వు శాడిస్ట్ వా?. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివి. ఏం చేస్తావో చేసుకో. నీకు భయపడేవాళ్ల కాదు మేము. కొడంగల్‌లో వృద్ధుడైన సాయిరెడ్డి అనే మాజీ సర్పంచ్‌ని వేధించారు. సాయిరెడ్డి ఇంటిముందు గోడ కడితే బాధతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. శైలజ కుటుంబానికి పరామర్శకు వెళ్తామంటే మా ఎమ్మెల్యే లక్ష్మిని అడ్డుకున్నారు. కొడంగల్‌లో 9 మిలియన్ మెట్రిక్ టన్నుల సిమెంట్ ఫ్యాక్టరీ పెడతారట. రామన్నపేటలో ప్రజలు తిరగబడితే కొడంగల్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారు.

# విమానాశ్రయ పనులకు అనుమతి ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

జీఎంఆర్ నుంచి (రెండు ఎయిర్ పోర్ట్ ల మధ్య 150 కి.మీ.దూరం ఉండాలనే నిబంధన) పొందిందని సీఎం వివరించారు. దీనికోసం 253 ఎకరాల భూ సేకరణకు అవసరమైన రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థ (ఏఏఐ)కి అందజేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విమానాశ్రయ పనులకు అవసరమైన అనుమతులు, అక్కడి నుంచి విమానాలు నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి సీఎం రిక్వెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామని కేంద్ర మంత్రికి తెలిపారు. ఆ భూమి వివరాల ఏఏఐని అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీ-ఫీజుబిలిటీ సర్వేలో తేలిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించిందని%ొ% అక్కడి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమన్నారు. అదనంగా అవసరమైన భూమి సేకరించి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్‌కు వెంటనే విమానాశ్రయం మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.



### వరంగల్ ఎయిర్‌పోర్ట్ వంద శాతం ఏర్పాటు చేస్తాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ దిశలో భూసేకరణకు సర్క్యులర్ కూడా జారీ చేసిందని చెప్పారు. ఈ నేపథ్యంలో తన హయాంలో వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో భేటీ అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ%ొ% వరంగల్‌లో పూర్తిగా ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ద్వారా విమానాశ్రయాన్ని నిర్మించి చూపిస్తామని చెప్పారు. వరంగల్ తోపాటు మరో మూడు (పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్) విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు వెల్లడించారు. ఈ ఎయిర్ పోర్ట్‌ల విషయంలో ఫీజబిలిటీ స్టడీ చేయాల్సి ఉందని, వీటికి సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే తర్వాత భూసేకరణకు వెళ్లొచ్చని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయం రక్షణ శాఖ పరిధిలో ఉందన్నారు. ఆ శాఖ నుంచి అనుమతి ఉంటే అక్కడ కూడా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆదిలాబాద్‌కు ఓ వైపు ఛత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్ర సరిహద్దులుగా ఉన్నాయన్నారు. ఈ జిల్లాలకు దరిదాపుల్లో విమానాశ్రయం లేదని, ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేస్తే చాలామందికి ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# మాజీ ఎంపీ భూపతికి పలువురి పరామర్శ



**(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్, నవంబర్ 26 )**

లోకసభ మాజీ సభ్యుడు గొట్టెభూపతి సతీమణి గొట్టె శాంత మృతి పట్ల పలువురు రాజకీయ నేతలు, పోలీసు అధికారులు సంతాపం ప్రకటించారు. మంగళవారం రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, మాజీ మంత్రులు సుద్దాల దేవయ్య, జి రాజేషం గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంకమ్మ తోటలోని గొట్టె భూపతి నివాసానికి వెళ్లి ఆయనను, కుమారుడు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, న్యాయవాది సుజన్ బాబులను పరామర్శించారు. రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ,కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి శాంత మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఝార?ండ్ పర్యటన లోనున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,డిల్లీ పర్యటనలోనున్న రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలు ఫోన్ లో కొట్టే భూపతిని పరామర్శించారు.



# కాంగ్రెస్‌పై ముప్పేట దాడి..

(మొదటి పేజీ తరువాయి)

వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టామని సీఎం తెలిపారు. ఇన్ని చెప్పినా.. ఈ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఈ ఎన్నికల తర్వాత తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా బీఆర్ఎస్, బీజేపీలు అధికార కాంగ్రెస్‌పై రాజకీయ దాడిని పెంచారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో గ్యారంటీ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వం.. కొన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించుకోగా.. మరికొన్ని రాష్ట్రాల్లో ఓటమి పాలైంది. అయితే మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా బీజేపీ గ్యారంటీలను ఎక్కువగా టార్గెట్ చేసింది. ఇక తెలంగాణలో గ్యారంటీ హామీలను పూర్తిస్థాయిలో ఎప్పుడు అమలు చేస్తారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నిత్యం హస్తం పార్టీని విమర్శిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ హామీలను ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ ప్రస్తావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ హామీల మోసాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను మహారాష్ట్ర ప్రజలు విశ్వసించలేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. దేశంలో కాంగ్రెస్‌కు మూడు రాష్ట్రాలే మిగిలాయని.. ఆ మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీ హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్.. మహారాష్ట్రలోనూ అదే చేయాలని అనుకున్నారని మాజీమంత్రి హరీష్‌రావు ఆరోపించారు. అయితే మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో తమ ఘనత వల్లే రికార్డ్ స్థాయిలో వరి పండిందని కాంగ్రెస్ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు హరీష్‌రావు. ఇది నిజంగా కాంగ్రెస్ ఘనతే అయితే.. గతంలో ఇంతలా వరి ఎందుకు పండలేదని ప్రశ్నించారు.

# వైద్య విద్యార్థుల కోసం పార్థివ దేహం దానం

## వీరగోని పెంటయ్యకు పలువురి అభినందన

**(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్, నవంబర్26)**

దేహదానం పట్ల సమాజంలో అనేక అపోహలు ఉన్నప్పటికీ,వైద్య విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమాజ హితమే ధ్యేయంగా పనిచేసే వ్యక్తులు కొందరు దేహదానానికి ముందుకు వస్తున్నారు. కరీంనగర్ భగత్ నగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వీరగోని పెంటయ్య సతీమణి లక్ష్మి సోమవారం మృతి చెందగా, పార్థీవ దేహాన్ని మంగళవారం చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి అందజేశారు. ఉపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా, ఉపాధ్యాయ సంఘాల నాయకునిగా నిరంతరం ఉపాధ్యాయ సంక్షేమం కోసం, ఆపై సమాజ హితం కోసం పనిచేసిన వీరగోని పెంటయ్య గతంలోనే దేహ దానం కోసం అంగీకార పత్రం అందజేశారు.ఈ క్రమంలో తన సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలకు పార్థివ దేహాన్ని అందజేశారు.సమాజహితం కోరి, వైద్య పరిశోధనకు శరీరదానం చేసిన భర్త




పెంటయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయులు, సామాజిక సేవకులు, రాజకీయ నేతలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కవి జూకంటి జగన్నాథం,అన్నవరం దేవేందర్, లచ్చయ్య, ఉపాధ్యాయ సంఘ నేతలు యం.రఘుశంకర్ రెడ్డి,రాజేందర్,కోల రాజమల్లు, జడ్పిటిసి మాజీ సభ్యుడు సారయ్య గౌడ్, బిజెపి నేత నారాయణ రెడ్డి,రవీందర్ రావు, సోమయ్య,శ్రీధర్ లతో పాటు ఉపాధ్యాయ ఉద్యమ,తెలంగాణ రచయితల వేదిక నాయకులు, సింగరేణి నాయకులు పి.చంద్ ,రాజయ్య,ఇంజనీర్ కోల అన్నారెడ్డి మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు తాడూరు కరుణాకర్ ,కనకయ్య, రాంరెడ్డి, శంకర్రావు,వాసు అభినందనలు తెలిపి ,శరీర దాత లక్ష్మి గారికి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ యాసిన్, ఎనాటమీ హెడ్ డాక్టర్ అనిత శరీర దాత కుటుంబానికి,సదాశయ ఫౌండేషన్ వారికి అభినందనపత్రం అందజేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# సామాన్యుల జీవితాలు మెరుగవ్వాలి

**రాజ్యాంగ స్ఫూర్తి చెప్తున్నది ఇదే**

**కార్యనిర్వాహక, న్యాయ, శాసన వ్యవస్థలు**

**కలిసి పని చేయాలి**

**రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్రపతి**

రాజ్యాంగస్ఫూర్తికి అనుగుణంగా సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు కార్యనిర్వాహక, న్యాయ, శాసన వ్యవస్థలు కలిసికట్టుగా పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు అవుతున్న సందర్భంగా మంగళవారం పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.



**రాష్ట్రపతిని అవమానించిన రాహుల్!**

రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అవమానించారని బీజేపీ ఆరోపించింది. ఇందుకు సంబంధించి రెండు వీడియోలను 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. వేదికపై రాష్ట్రపతి కూర్చోకముందే రాహుల్ గాంధీ కూర్చున్నట్టుగా, మల్లికార్జున ఖర్గే.. ఆయనను నిలబడాల్సిందిగా సూచిస్తున్నట్టుగా ఒక వీడియో ఉంది. మరో వీడియోలో ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్, ప్రధాని మోదీ, ఖర్గే రాష్ట్రపతికి నిలబడి నమస్కరిస్తుండగా, రాహుల్ గాంధీ నమస్కరించనట్టుగా కనిపిస్తున్నది.

## అంతరిక్షంలో 'ఏఐ ల్యాబ్'



అంతరిక్షంలో కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ల్యాబ్‌ను ఏర్పాటు చేయబోతున్నట్టు హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ ప్రకటించింది. దీనిని వచ్చే నెలలో ఇస్రో పీఎస్ఎల్వీ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నట్టు 'టేక్‌మి2స్పేస్' స్టార్టప్ కంపెనీ మంగళవారం తెలిపింది. ఆర్బిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టెక్నాలజీ డిమాన్‌స్ట్రేటర్.. అంతరిక్షంలో భారతదేశపు మొట్టమొదటి ఏఐ ల్యాబ్‌గా కంపెనీ పేర్కొన్నది. కక్ష్యలో రియల్-టైమ్ డాటా ప్రాసెసింగ్, అంతరిక్ష పరిశోధనను మరింతగా అందుబాటులోకి తీసుకురావటం 'ఏఐ ల్యాబ్' ముఖ్య ఉద్దేశంగా తెలిపింది. శాటిలైట్స్ పంపే డాటాను..అంతరిక్షంలోనే ఏఐ ల్యాబ్ ప్రాసెస్ చేస్తుందని కంపెనీ సీఈవో చెప్పారు.

## 'బ్రహ్మోస్' సీఈఓగా జైతీర్థ్ రాఘవేంద్ర జోషి



బ్రహ్మోస్ ఏరోస్పేస్ కొత్త సీఈఓగా ప్రముఖ క్షిపణి రంగ శాస్త్రవేత్త డాక్టర్ జైతీర్థ్ రాఘవేంద్ర జోషి నియమితులయ్యారు. ప్రస్తుత సీఈఓ, ఎండీ అతుల్ దిన్‌కర్ రాణే పదవీకాలం ముగియడంతో ఈ స్థానంలో జోషిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన డిసెంబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్నట్టు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. భారత్‌కు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవెలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్డీవో), రష్యాకు చెందిన మషినో్ర్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ ఏరోస్పేస్‌ను ఏర్పాటు చేశాయి. న్యూఢిల్లీ కేంద్రంగా పని చేసే ఈ సంస్థ బ్రహ్మోస్ క్షిపణులను తయారుచేస్తున్నది.

## పీటీఐ కార్యకర్తల ఆందోళనలతో అట్టుడుకుతున్న పాక్..



మాజీ ప్రధాని, తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారుల ఆందోళనతో పొరుగుదేశం పాకిస్థాన్ అట్టుడుకుతోంది. జైల్లో ఉన్న మాజీ ప్రధానిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీటీఐ కార్యకర్తలు లక్షలాది మంది దేశ రాజధాని ఇస్లామాబాద్ వైపు మార్చ్ నిర్వహించారు. ఇమ్రాన్ ఖాన్ భార్య బుష్రా బీబీ, ఖైబర్ పఖ్తుంఖా ముఖ్యమంత్రి అలీ అమీన్ ఈ కవాతుకు నేతృత్వం వహించారు. ఈ మార్చ్ సందర్భంగా రాజధానిలో ఉద్రిక్తతత చోటు చేసుకుంది. లక్షలాదిగా తరలివస్తున్న నిరసనకారులను పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడ ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల కొద్దీ పోలీసులు గాయపడ్డారు. ఇమ్రాన్ మద్దతుదారుల నిరసనలతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కాగా, ఇమ్రాన్‌ను విడుదల చేయాలన్న డిమాండ్‌తో నిరసనకారులు ఆదివారం ఇస్లామాబాద్‌లో భారీ నిరసన ప్రదర్శనకు సిద్ధమైన విషయం తెలిసిందే. బానిసత్వ సంకెళ్లను తెంచేందుకు చేస్తున్న ఈ నిరసన కవాతులో ప్రజలు పాల్గొనాలని ఇమ్రాన్ ఖాన్ పార్టీ పీటీఐ పిలుపునిచ్చింది.ఇమ్రాన్ ఖాన్‌తో పాటు తమ పార్టీ ఇతర నాయకులను జైళ్ల నుంచి విడుదల చేయాలని, ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ నుంచి దొంగిలించిన మెజారిటీని పునరుద్ధరించాలని, ఉన్నత స్థాయి జడ్జీల నియామకంలో చట్టసభల సభ్యులకు గల అధికారులను పునరుద్ధరించాలని పీటీఐ డిమాండ్ చేసింది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం భద్రతా చర్యలు చేపట్టింది. ఇస్లామాబాద్‌లో ఆదివారం భారీగా భద్రతా దళాలను మోహరించింది. రోడ్లను మూసివేసి, మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపేసింది.నిరసనకారులు రాజధానిలోకి ఎంటర్ కాకుండా ప్రభుత్వం హైవేలను సైతం మూసివేసింది. రహదారులకు అడ్డంగా కంటెయినర్లు, కాంక్రటీట్ పరికరాలు, బారికేడ్లు ఏర్పాటు చేసింది. అయితే, నిరసనకారులు వాటిని తొలగించి ముందుకు చొచ్చుకొచ్చారు. ఇది హింసాత్మక ఘటనలను దారితీసింది. ఫలితంగా ఐదుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. ఇస్లామాబాద్ సమీపంలో, పంజాబ్ ప్రావిన్స్ అంతటా జరిగిన ఘర్షణల్లో కనీసం 119 మంది గాయడపడ్డారు. 22 పోలీసు వాహనాలకు నిరసనకారులు నిప్పు పెట్టారు. ఇద్దరు అధికారుల పరిస్థితి విషమయంగా ఉన్నట్లు ప్రావిన్షియల్ పోలీసు చీఫ్ ఉస్మాన్ అన్వర్ తెలిపారు. ఈ హింసాత్మక ఘటనల్లో ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులకు కూడా గాయాలైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం పాక్‌లో హైటెన్షన్ కొనసాగుతోంది.

## ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ఆర్బీఐ గవర్నర్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆర్బీఐ అధికార ప్రతినిధి ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని చెప్పారు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం ఉదయం స్వల్ప అస్వస్థతకు గురికావడంతో చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. చికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు ప్రకటించారు. కొన్ని గంటల పరిశీలన అనంతరం సాయంత్రం ఆయనను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు.

# బంగ్లాదేశ్‌లో హిందూ నేత కృష్ణదాస్ అరెస్ట్

**దేశద్రోహం ఆరోపణలు..**

**బెయిల్ నిరాకరించిన కోర్టు**


**న్యాయస్థానం వద్ద వేలాది**

**హిందువుల ఆందోళన**

**పోలీస్ కాల్పుల్లో చిన్మయ్ కృష్ణ దాస్**

**న్యాయవాది మృతి**

**అరెస్ట్‌ను ఖండించిన భారత్**



ఢాకా: దేశద్రోహం ఆరోపణలపై ప్రముఖ హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణ దాస్ బ్రహ్మచారిని బంగ్లాదేశ్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఆయన అరెస్ట్‌ను నిరసిస్తూ వేలాది మంది హిందువులు ఆందోళనకు దిగారు. నిరసన తెలుపుతున్న హిందువులపై పోలీసులు కాల్పులు జరపడం ఉద్రిక్తతకు దారి తీసింది. హిందూ సంస్థ సమ్మిళిత సనాతన నేత అయిన బ్రహ్మచారిని హజ్రత్ విమానాశ్రయ సమీపంలో అరెస్ట్ చేసి, అనంతరం చిట్టగ్యాంగ్‌కు తీసుకువచ్చారు. అక్టోబర్ 25న బ్రహ్మచారి ఒక ర్యాలీ సందర్భంగా జాతీయ జెండాను అవమానపర్చారంటూ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ నేత ఖలీదా జియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై దేశద్రోహం కేసు నమోదైంది. ఈ కేసులో చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ ఇవ్వడానికి మంగళవారం మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది.

**హిందువుల ర్యాలీ**

చిన్మయ్ కృష్ణ దాస్ అరెస్ట్‌ను నిరసిస్తూ వేలాది మంది కోర్టు ప్రాంగణానికి చేరుకుని, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయనను జైలుకు తీసుకెళుతున్న వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారిపై కాల్పులు జరపడంతో ఆయన న్యాయవాది సైఫుల్ ఇస్లామ్ మృతి చెందారు. చిట్టగాంగ్, ఢాకాలలోనూ వందలాది మంది హిందువులు ర్యాలీ నిర్వహించారు. బ్రహ్మచారి అరెస్ట్‌ను భారత విదేశాంగ శాఖ, బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ ఖండించింది.



## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి : మల్లికార్జున్ ఖర్గే

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.



## ఆయన ఇలా చేస్తాడనుకోలేదు.. చిన్మయి కృష్ణదాస్ అరెస్ట్‌పై పండిట్ రవిశంకర్

బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయి కృష్ణదాస్ ప్రభును ఢాకా పోలీసులు అరెస్ట్ చేయడంపై ప్రముఖ ఆధ్యాత్మిక గురువు పండిట్ రవిశంకర్ స్పందించారు. పొరుగు దేశమైన బంగ్లాదేశ్ ప్రధాని మహ్మద్ యూనస్ ఇలా చేస్తాడని తాను అస్సలు ఊహించలేదని ఆయన అన్నారు. 'చిన్మయి కృష్ణదాస్ ఒక ఆధ్యాత్మిక గురువు. ఆయన దగ్గర ఆయుధాలు లేవు. ఆయన దగ్గర తుపాకులు లేవు. ఆయన తన ప్రజల బాగోగులు చూసుకుంటున్నారు. ఆయన ప్రజల హక్కులకు మద్దతుగా నిలిచారు. మైనారిటీలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అలాంటి వ్యక్తిని బంగ్లాదేశ్ ప్రధాని అరెస్ట్ చేయించి ఉండకూడదు' అని పండిట్ రవిశంకర్ వ్యాఖ్యానించారు. మత గురువులను అరెస్ట్ చేయించడం ప్రభుత్వాలకుగానీ, ప్రజలకు గానీ, దేశానికి గానీ మంచిది కాదని, పైగా బంగ్లాదేశ్‌కు చెడ్డపేరు తెచ్చి పెడుతుందని పండిట్ రవిశంకర్ అభిప్రాయపడ్డారు. శాంతి కోసం కృషిచేసి నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్న బంగ్లాదేశ్ ప్రధాని మహ్మద్ యూనస్ ఇలా ఒక మత గురువును అరెస్ట్ చేయిస్తారని అస్సలు అనుకోలేదన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేవారిని వదిలేసి, హక్కుల కోసం పోరాడే వారిపై చర్యలకు దిగడం కరెక్టు కాదని రవిశంకర్ అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌కు ఉదారవాద దేశంగా మంచి పేరుందని, ఆ దేశం ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్నదని, అలాంటి దేశాన్ని ప్రధాని యూనస్ వెనక్కి తీసుకుపోదలుచుకున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. చిన్మయి కృష్ణ దాస్‌ను విడిచి పెట్టాలని భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.



## డిసెంబర్ 20న రాజ్యసభ ఉప ఎన్నికలు

దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు రాజ్యసభ స్థానాలకు డిసెంబర్ 20న ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలు, ఒడిశా, పశ్చిమబెంగాల్, హర్యానాలో ఒక్కో స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న స్క్రూటినీ, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. డిసెంబర్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి తుది ఫలితాలను ప్రకటిస్తారు.

## పాన్‌కార్డు ఉన్నవాళ్లు పాన్ 2.0 కింద మళ్లీ దరఖాస్తు చేయక్కర్లేదు

శాశ్వత ఖాతా సంఖ్య (పాన్) కలిగిన వాళ్లంతా కేంద్రం కొత్తగా తీసుకువస్తున్న పాన్ 2.0కు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ఆదాయ పన్ను (ఐటీ) శాఖ మంగళవారం స్పష్టత ఇచ్చింది. 'ఇప్పటివరకు జారీచేసిన పాన్ కార్డ్‌లు 'పాన్ 2.0' వ్యవస్థలోనూ చెల్లుబాటు అవుతాయి. ఇక క్యూఆర్ కోడ్ అన్నది కొత్తదేమీ కాదు. 2017-18 నుంచి ఇస్తున్న పాన్ కార్డులపై అది ఉంటున్నది. క్యూఆర్ కోడ్ లేనివాళ్లు పాన్ 2.0 ద్వారా కొత్తవి పొందొచ్చు' అని ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డ్ వివరించింది. రూ.1,435 కోట్లతో కేంద్రం 'పాన్ 2.0' ప్రాజెక్ట్ చేపడుతున్న సంగతి తెలిసిందే.



## భీమదేవరపల్లిలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### పథకాలపై అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక

**భీమదేవులపల్లి,నవంబర్ 26 ( ప్రజా తీర్పు విలేఖరి)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం నాడు భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాలను ఆకస్మికంగా పర్యటించారురైతుల వరి ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ వసతి గృహాల్లో పిల్లల భోజనం ఏర్పాట్లు, కుల గణనపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను రైతులను విద్యార్థిని విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు మొదట ముల్కనూరు సహకార సంఘం గోదాంలో ఐకెపి ద్వారా రైతుల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న తీరును వారికి అందిస్తున్న డబ్బులను ఏ విధంగా అందిస్తున్నారని తెలుసుకున్నారు అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కుల గణన సర్వే నమోదు పై కంప్యూటర్లో ప్రభుత్వానికి అందిస్తున్న తీరుపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు అనంతరం ముల్కనూర్ లోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన పై తెలుసుకొని వారితో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులతో మాట్లాడుతూరైతులకు,ప్రజలకు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పై చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు పథకాల అమలులో, వాటి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు



## భారతదేశ రాజ్యాంగం ఎంతో పవిత్రమైంది,

### మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి :-**

భారతదేశ రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని రాజ్యాంగంలోని నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని రాజ్యాంగాన్ని గౌరవించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి కారణంగానే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు. అలాగే వ్యక్తిగత, ప్రజా జీవితాల్లో రాజ్యాంగంలోని అంశాలను విధిగా పాటించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కల్పించిందని రాజ్యాంగ సూత్రాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం భారత రాజ్యాంగం పట్ల విధేయతతో నడుచుకొంటామని, రాజ్యాంగాన్ని గౌరవిస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓరామ్మెహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**(తాంద్ర శరత్ రావు - కరీంనగర్, నవంబర్ 26 )**

పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్ బాబు తల్లి గొట్టె శాంత ఇటీవలే మరణించి నందున మంకమ్మతోటలోని గొట్టె భూపతి నివాసంలో గొట్టె భూపతిని,గొట్టె సుధీర్ బాబుని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు.గొట్టె శాంత మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.తన రాజకీయ జీవితంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావుతో ఉన్నటువంటి అనుబంధాన్ని మాజీ ఎంపీ గొట్టె భూపతి మంత్రి శ్రీధర్ బాబుతో గుర్తు చేసుకొని మాట్లాడారు. మంత్రి తో పాటు పరామర్శించిన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్,ఎం డి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్ తది తరులు ఉన్నారు.

# తెలంగాణలో త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల ఇరవై వేల ఇళ్ల కేటాయింపు

డిసెంబర్ లో రైతు భరోసా పంపిణీకి రంగం సిద్ధం

మహారాష్ట్రలో పోటీ చేసే దమ్ము లేక చేతులెత్తేసిన టీఆర్ఎస్

ఇప్పటివరకు 110 కోట్ల మంది మహిళల ఉచిత బస్ ప్రయాణం

3720 కోట్లను ఉచిత బస్ ప్రయాణానికి ఖర్చు చేశాం

చరిత్రలో ఎప్పటికీ ప్రజల పక్షాన పోరాడేది కాంగ్రెస్ పార్టీనే

ఇప్పటికీ 20వేల కోట్లను మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది

రుణమాఫీని నూటికి నూరు శాతం రైతు సోదరులందరికీ మాఫీ చేస్తాం

11 నెలల వ్యవధిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డిదే

మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం సందర్భంగా మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**



త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసిందని... త్వరలోనే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారని... ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేయబోతున్నదని... మొదటి దశలో స్థలం ఉన్నవారికి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని... మొత్తంగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం నాలుగు లక్షల 16 వేల ఐదు వందల గృహాలను మొదటి విడతగా కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సోమవారం హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో జరిగిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు.. వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ తదితరులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలను... పార్టీ శ్రేణులను ఉద్దేశించి పొన్నం మాట్లాడుతూ చరిత్రను ఒకసారి పరిశీలించినట్లయితే గతంలోనూ... ప్రస్తుత కాలంలోనూ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని.. బడుగు బలహీన వర్గాలు... మహిళలు... వ్యవసాయదారులు... మైనార్టీలు.. విద్యార్థులు తదితరులను లక్ష్యంగా చేసుకొని వారి కోసమే నిరంతరం తమ పార్టీ పనిచేస్తుందని... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీలను ఇచ్చిందంటే వాటిని చిత్తశుద్ధితో అమలు చేసి తీరుతుందని... 11 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎన్ని ఆర్థిక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ దశలవారీగా అమలు చేసుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని మంత్రి తెలిపారు. పది సంవత్సరాలు అధికారం చలాయించిన కెసిఆర్ ప్రభుత్వం రైతులకు సంబంధించిన లక్ష రూపాయల రుణమాఫీని అమలు చేయడానికి నానా ఇబ్బందులు పడిందని... నాలుగు దఫాలలో అమలు చేయడానికి కూడా ఆ ప్రభుత్వానికి సాధ్యపడలేదని... కానీ తమ పార్టీ రాష్ట్రంలోని వ్యవసాయదారులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేసిందని... దేశంలోనే ఇది ఒక రికార్డుగా చెప్పుకోక తప్పదని... సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ పొద్దలేక పోయినా వ్యవసాయదారుల వివరాలను సంబంధిత శాఖ అధికారులు సేకరిస్తున్నారని... రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు కొంత ఆలస్యం జరిగినప్పటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీని అమలు చేసి తీరుతామని మంత్రి పూర్ణ ప్రభాకర్ హామీ ఇచ్చారు.

**రికార్డ్ స్థాయిలో 110 కోట్ల మంది మహిళల ఉచిత బస్ ప్రయాణం**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నామని... ఈ పథకం సాఫీగా కొనసాగడం టిఆర్ఎస్ పార్టీకి... ఇతర ప్రతిపక్ష పార్టీలకు ఏమాత్రం నచ్చడం లేదని... తరచుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై బురద జల్లడం ఈ పార్టీలు పనిగా పెట్టుకున్నాయని మంత్రి ఆరోపించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని మహిళలందరూ ఉచిత బస్సు ప్రయాణం పట్ల సంతోషంతో ఉన్నారని... రికార్డు స్థాయిలో 110 కోట్ల మంది మహిళలు ఇప్పటివరకు ఈ సౌకర్యాన్ని పొందడం జరిగిందని... ప్రభుత్వం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కోసం నేటి వరకు 3,720 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని మంత్రి లెక్కలతో సహా వివరించారు. టిఆర్ఎస్ పార్టీనీ జాతీయస్థాయికి విస్తరిస్తున్నామని ప్రకటించి... పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి పార్టీగా ప్రకటించిన కేసీఆర్ మహారాష్ట్ర ఎన్నికలలో పోటీ చేసి తమ సత్తా ఏమిటో నిరూపిస్తామని ప్రకటించిన విషయం తెలంగాణ ప్రజలందరికీ గుర్తున్నదని... కానీ ఆ రాష్ట్రంలో మొన్న జరిగిన ఎన్నికలలో పోటీ చేసే దమ్ము లేక కేసీఆర్ చేతులు ఎత్తేసి ఫామ్ హౌస్ లో పిల్లల పడుకున్నారని మంత్రి ప్రభాకర్ విమర్శించారు. పదేళ్ల పాలనలో కెసిఆర్... ఆయన కుటుంబం చేసినంత అవినీతి అక్రమాలు గతంలో ఎవరు చేయలేదని... అందువల్లనే టిఆర్ఎస్ పార్టీ అంటేనే ప్రజలు మండిపడుతున్నారని.... కెసిఆర్ పార్టీకి ఇక ముందు భవిష్యత్ ఉండబోదని మంత్రి జోష్యం చెప్పారు

**డిసెంబర్ తర్వాత రైతు భరోసా ఇచ్చి తీరుతాం**

కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేసిన రైతుబంధు పథకం అనేక అక్రమాలకు నిలయంగా మారిందని... గుట్టలను.. రాళ్లు రప్పలను చూపెట్టి రైతుబంధు పేరుతో కోటానుకోట్ల రూపాయలను బినామీ పేర్ల తో టిఆర్ఎస్ నేతలు స్వాహా చేశారని... ఈ పథకం వల్ల అనర్హులు అధికంగా లబ్ధి పొందారని... వేల కోట్ల రూపాయల ప్రజాధనం దొంగల పాలు అయిందని మంత్రి ఆరోపించారు. ఈ కారణంగానే మంత్రివర్గ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రైతుబంధు పథకానికి సంబంధించిన వివరాలన్నింటిని ప్రజల ద్వారా... రైతు సోదరుల ద్వారా సేకరించి ఒక నివేదికను రూపొందించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఆ నివేదికపై డిసెంబర్ 9వ తేదీన సుదీర్ఘంగా ప్రభుత్వం చర్చించడం జరుగుతుందని... ఆ తరువాత రాష్ట్రంలోని అర్హులైన రైతు సోదరులందరికీ రైతు భరోసా అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేయబోతున్నదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఇకపోతే వ్యవసాయదారులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని... బోన స్ లభించని వారు సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు విషయంలో కీలకంగా వ్యవహరిస్తున్నదని... 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ... 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా 500 రూపాయలకే గ్యాస్ సబ్సిడీ... అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు... తదితర స్కీములను సమర్థవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గ్రామస్థాయిలో ప్రతి కుటుంబం... ప్రతి ఓటరు గమనించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారం చెలాయించినప్పటికీ అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు అందించే విషయంలో పేదలను దారుణంగా మోసం చేసిందని... పది సంవత్సరాలుగా అర్హులైన ప్రతి కుటుంబం తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని మంత్రి ప్రస్తావిస్తూ త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులను అందించడానికి చర్యలు తీసుకోబోతున్నట్లు మంత్రి తెలిపారు త్వరలోనే ఇందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని చెప్పారు.

**కులగణన దేశానికే దిక్సూచిగా నిలిచిపోనుంది**

తమ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కుల గణన సర్వే అప్రతిహతంగా కొనసాగుతున్నదని... దాదాపు 90 శాతం మేరకు సర్వే పూర్తికావచ్చినట్లు అధికారుల నుండి అందిన సమాచారం ద్వారా తెలిసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి సాహసమైన చర్యకు శ్రీకారం చుట్టలేదని... రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకొని సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. కుల గణన ద్వారా ఎన్ని రకాల ప్రయోజనాలు ఉంటాయో త్వరలోనే ప్రతి ఒక్కరు గ్రహిస్తారని... విమర్శలు చేస్తున్న వారు కూడా ఆ తర్వాత మౌనంగా ఉండిపోక తప్పదని మంత్రి చెప్పారు. తాము మొదటి నుండి ప్రజల మధ్యనే ఉంటూ పరిపాలన కొనసాగిస్తున్నామని... ప్రజా పాలన పేరుతో ముందుకు సాగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు 11 నెలల స్వల్ప వ్యవధిలోనే అక్కున చేర్చుకొని ఆశీర్వదించడం హర్షనీయమని... ప్రజా పాలనలో మంత్రులను... శాసనసభ్యులను ప్రజలు ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా నేరుగా కలుసుకునే భాగ్యం కలుగుతుందని.. కెసిఆర్ ప్రభుత్వంలో ఇలాంటి వెసులుబాటు లేదన్న విషయాన్ని ప్రజలు నేడు కథలుగా గ్రామ గ్రామాన చెప్పుకుంటున్నారని మంత్రి గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని... అలాంటి పరిస్థితులను నెమ్మదిగా అధికమిస్తూనే ఇచ్చిన హామీలను ఒకవైపు అమలు చేస్తూ... మరోవైపు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రతి నెల మొదటి తేదీన జీతాలు అందిస్తున్న ప్రభుత్వం తమదేనని తాను సగర్వంగా చెబుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదని... రుణమాఫీ అందరివారికి త్వరలోనే అందించడం జరుగుతుందని.... రైతు భరోసా హామీని నెరవేర్చడానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందని... బహుశా డిసెంబర్ రెండవ వారం నుండి ఈ కార్యక్రమం అమలయ్యే అవకాశం ఉందని ప్రణవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి గ్రామ గ్రామాన... గడపగడపకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. హుజురాబాద్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

## రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారికి నివాళులు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అంబేద్కర్ రిస్ట్ త్యాగరాజు

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అదేవిధంగా నేరేడ్మెట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రముఖ అంబేద్కర్ రిస్ట్ త్యాగరాజు విచ్చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ నిర్మాణ జాతిపిత విశ్వ జ్ఞాని భారతరత్న: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు నిర్మించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమన్వయం కల్పించింది 1948 నవంబర్ 26 తేదీన భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు ఈరోజు ఇప్పటికీ రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు కావస్తున్న రాజ్యాంగపరంగా ఏమి సాధించలేక పోతున్నామన్నారు భారతీయులైన హిందువులు ముస్లింలు క్రైస్తవులు సిక్కులు మరియు ఏ మతాన్ని నమ్మని వారిచే ఒప్పుకున్న గ్రంథం మహా పవిత్రమైన రాజ్యాంగం అదే మన భారత రాజ్యాంగం అని కొనియాడారు అందరు కలిసి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబించాలని ప్రభుత్వాలకు సూచించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ శ్రీనివాస్ గంగాధరి కృష్ణ ఈ గణేష్ రాజయ్య . జిఎం రమేష్. నరేష సిహెచ్ నరేష్. ఏవీ లక్ష్మీపతి. జయరాం నాయక్. రామస్వామి. గటయ్య. శేఖర్ మోరె. కె ఈశ్వర్. ఆనంద్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# హనుమంతన్న హయాంలో కళకళలాడిన కరీంనగర్ కాంగ్రెస్


## చివరి క్షణం వరకు కాంగ్రెస్ కోసం ఆరాటపడిన హనుమంత్ అన్న

## నేటితరం కాంగ్రెస్ క్యాడర్‌కు ఆయనే ఆదర్శం

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మూడు దశాబ్దాల క్రితం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన కలకుంట్ల హనుమంతరావు సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని... చివరి క్షణం వరకు ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పరితపించారని సీనియర్ కాంగ్రెస్ నేత... తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖ మాత్యులు శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన డిసిసి మాజీ అధ్యక్షులు... సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన హనుమంతరావు కుటుంబాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఈరోజు పరమార్శించినట్లు ఆయన కుటుంబానికి అత్యంత సన్నిహితులు... ప్రజాసంఘాల జాతీయ నాయకుడైన పోలాడి రామారావు సోమవారం రాత్రి వెల్లడించారు. ఒకప్పటి హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని శంకరపట్నం మండలం ఎరడవెల్లి గ్రామానికి చెందిన హనుమంతరావు 1991-1996 మధ్యకాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు డిసిసి అధ్యక్షులుగా పనిచేసారని... ఆయన హయాంలో జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందన్న విషయాన్ని శ్రీధర్ బాబు గుర్తు చేశారని పోలాడి రామారావు తెలిపారు. దాదాపు ఐదారు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పటికీ ఆయనకు శత్రువులంటూ ఎవరూ లేకపోవడం చాలా అరుదైన విషయమని... అందుకే ఆయనను ప్రతి ఒక్కరూ అజాతశత్రువుగా అభివర్ణించేవారని మంత్రి శ్రీధర్ బాబు గతాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో తన జీవితాన్ని కొనసాగించినప్పటికీ ఇతర ప్రతిపక్ష పార్టీలలో గల సీనియర్ నాయకులతో... ఆ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులతో.... అన్ని పార్టీలకు చెందిన కార్యకర్తలతో స్వర్గీయ హనుమంతరావు నిత్య సంబంధాలు కొనసాగించడం ఆయనకే సాధ్యమైందని మంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దశాబ్దాల తరబడిగా రాజకీయాలలో కొనసాగినప్పటికీ అవినీతి అక్రమాలను ఆయన ఎన్నడూ దరికి చేరనీయలేదని... తన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా తనలాగే మసలుకోవాలని తరచుగా హితబోధ చేస్తుండేవాడని శ్రీధర్ బాబు తెలిపారు. హనుమంతరావు లాంటి వ్యక్తిత్వం గల నాయకులు రాజకీయాలలో చాలా కొంతమంది ఉంటారని... భౌతికంగా ఇలాంటివారు మన మధ్య లేకపోయినప్పటికీ సమాజం ఎప్పటికీ వీరిని తలచుకుంటూనే ఉంటుందని మంత్రి వ్యాఖ్యానించినట్లు పోలాడి రామారావు మీడియాకు తెలిపారు. స్వర్గీయ హనుమంతరావుతో తనకు కూడా పరిచయం ఉన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. యువ కాంగ్రెస్ నేతగా తాను ఆయన రాజకీయ ప్రయాణాన్ని గమనిస్తూ ఉండేవాడినని... ఇలాంటి ఎంతోమంది వ్యక్తిత్వం గల నాయకుల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేశారు. సుదీర్ఘకాలం రాజకీయాలలో కొనసాగినప్పటికీ పదవుల కోసం ఆయన ఏనాడు పాకులాడలేదని... తనకు ఫలానా పదవి కావాలని ఏ ఒక్క అగ్రశ్రేణి కాంగ్రెస్ లీడర్ ను ప్రాధేయపడలేదని... పదవులు ఉన్నా లేకపోయిననూ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం పనిచేశాడని... పార్టీ కార్యకర్తలను కూడా తనలాగే పని చేయాలంటూ నిరంతరం వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ ఉండేవాడని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈరోజు స్వర్గీయ హనుమంతరావు గృహానికి విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబు హనుమంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. హనుమంతరావు సతీమణిని... కుమారుడు కల్వకుంట్ల వెంకటేశ్వరరావును... కూతురు మాధవిని... అలాగే ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి చాలాసేపు వారితో ముచ్చటించినట్లు పోలాడి రామారావు తెలిపారు. తండ్రి హనుమంతరావు రాజకీయాలలో బిజీ బిజీగా ఉన్నప్పటికీ కుమారుడు వెంకటేశ్వరరావు తమకున్న వ్యాపారాలను చక్కబెడు తూనే తండ్రికి చేదోడు వాదోడుగా ఉండేవాడని హనుమంతరావు సన్నిహితులు వెల్లడించారు. కుమారుడు కలకుంట్ల వెంకటేశ్వరరావుకు స్వగ్రామంలోనే కాకుండా శంకరపట్నం మండలంలో... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో... అలాగే వ్యాపార పరంగా హైదరాబాద్ సిటీలో ఆయనకు విస్తృతమైన సంబంధాలు ఉండటమే కాకుండా వ్యక్తిగతంగా ఆయనకంటూ మంచి పేరు ఉండడం తెలిసిన విషయమే. కాగా ఈరోజు మంత్రి శ్రీధర్ బాబు వెంట స్వర్గీయ హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రామగుండం శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్సింగ్... కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి... మాజీ ఎమ్మెల్సీ సంతోష్... రైతు ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పోలాడి రామారావు... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి... వహజుద్దీన్... దామోదర్... తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి వెంట పాల్గొన్నారు.



## వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్ లకు సన్మానం....!

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 26 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమైన కనికరపు రాకేష్ ను, కోనరావుపేట మండల నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి లను తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్ మంగళవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ కార్యాలయంలో శాలువతో సత్కరించారు. ఇద్దరి మిత్రుల నియామకం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర పిఆర్ఓ దుద్దేటి రాకేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక మని నేత, శ్రవణ్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ఐటీసీ మిషన్ సునెహ్రా కళ్ సంస్థ చేతల మీదగా సామూహిక వేడుకలు...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్,నవంబర్ 26**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంలో ఉన్నటువంటి జగదీష్ కాలనీ అంగన్వాడి సెంటర్లో సారపాక లో ఉన్నటువంటి ఐటిసి సంస్థ కు అనుసంధానంగా ఉన్నటువంటి మిషన్ సునెహ్రా కళ్ (ఐ జి డి) సంస్థ వారు గర్భిణి స్త్రీలకు సీమంతం నిర్వహించి వారికి నూతన వస్త్రాలు అందించారు, అదేవిధంగా ఆరు నెలలు నిండినటువంటి చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేసి చిన్న పిల్లలకు ఉగ్గు తినుటకు గిన్నె లు అందించారు. ఈ కార్యక్రమం ఇలా జరిపించినటువంటి ఐటీసీ అనుసంధానం ఐ జి డి సంస్థకు గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ సంస్థ వారు మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి ప్రజలు ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ జి డి.( ఎన్ జి ఓ) ఫీల్డ్ కోఆర్డినేటర్ స్వాతి. ప్రశాంతి . అంగన్వాడి సెంటర్ టీచర్ జ్యోతి అంగన్వాడి సూపర్వైజర్ సుశీల. ఏఎన్ఎం. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




## ఘనంగా పురపాలక సంఘ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవము,,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బందితో భారత రాజ్యాంగ ప్రియాంబుల్ చదివించడం జరిగింది. భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛా,సమానత్వం,హక్కులు,సామాజిక,ఆర్థిక బేధాలు,వివక్ష లేకుండా ప్రజలను దేశాంగ కలిపి ఉంచడంలో రాజ్యాంగానిది ఎంతో కీలక పాత్ర అని 26-11-1949 రోజున భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని కావున 2015 సంవత్సరం నుంచి ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణలో ఉపాధ్యాయుని సస్పెన్షన్ సబబు గాదు – స్టేట్ టీచర్స్ యూనియన్

**ప్రజాతీర్పు , 26 నవంబర్ 2024 , మల్యాల వార్త**

**( రమేష్ వంగల - బ్యూరో ఇంచార్జి జగిత్యాల )**

మధ్యాహ్న భోజన నిర్వహణలో ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సబబు కాదని, భేషరతుగా సస్పెన్షన్ ఎత్తివేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ ,బైరం హరి కిరణ్ కలెక్టర్ ను కోరారు. మంగళవారం మల్యాల మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు .అనంతరం వివిధ పాఠశాలలు జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణ లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఎన్నో ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం వాళ్ల సమస్యలు పరిష్కరించకుండా ఉపాధ్యాయులని మాత్రమే బాధ్యులుగా చేస్తూ బోధనేతర పనికి శిక్ష వేయడం అన్యాయం అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగూనంగా క్షేత్రస్థాయిలో మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లిస్తే నాణ్యమైన భోజనం పేద విద్యార్థులకు అందుతుందన్నారు. ఉపాధ్యాయులను భోజనానికి కాకుండా బోధనకు పరిమితం చేయాలని, మధ్యాహ్న భోజన నిర్వహణలో ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను బాధ్యతల నుంచి తప్పించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పూర్తిగా అప్పగించాలని, తమిళనాడు తరహా లో ప్రత్యేక ఏజెన్సీ ల ద్వారా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొండేరి గంగాధర్ , గుర్రం తిరుపతిరెడ్డి,గుండెల నరేష్ తదితరులు ఉన్నారు.



## భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు జరిపిన బహుజన సేన నాయకులు...!

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా నేటికీ భారతదేశంలోని ప్రతి ప్రాణిని రక్షిస్తున్నాడు.

### బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్.



**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 26 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రాజ్యాంగ బుక్కు లను పంపిణీ చేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు రాజ్యాంగ కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి భారతదేశంలో జీవిస్తున్న ప్రతి ప్రాణికి హక్కులు కల్పిస్తూ సామాజిక సమానత్వం కల్పించిన భారత రాజ్యాంగాన్ని ప్రపంచ మేధావులు ప్రపంచంలో కెల్లా గొప్ప రాజ్యాంగంగా మన భారత రాజ్యాంగాన్ని ప్రశంసించడం దేశంలోని పాలను ప్రపంచమే గర్వించదగినదని అన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను నేటితరం యువత తెలుసుకోవాలని కోరుకున్నారు. నూకలమర్రి మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు మాట్లాడుతూ భారతదేశంలో మన ధర్మ శాస్త్రం సామాజిక సమానత్వం లేకుండా జీవిస్తున్న దేశ ప్రజలకు మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిరంతరం శ్రమించి రాజ్యాంగాన్ని రచించి విముక్తి పరిచారని. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, రాజ్యాంగ ద్వారానే మహిళలకు సమాన హక్కులు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు, శాతరాజుపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి లక్కీ సాగర్, నేదూరి శ్రీకాంత్, నేదూరి రాజు, మల్లారం హరీష్,ఆరెల్లి రాజు, ఉల్లెందుల శ్రీను, అలువాల రాము, పొత్తూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇకనుండి వాహనదారులకు బిగ్ అలెర్ట్...!

### ఇకపై సీసీ కెమెరాల ఆటోమెటిక్ క్లిక్..జిల్లా సరిహద్దుల్లో వాహనాలను గుర్తించే ఆటోమేటిక్ సీసీ కెమెరాలు ఏర్పటు.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 26 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసిన వాహనాలు, జిల్లాకు వచ్చే అనుమానిత వాహనాలను గుర్తించేందుకు జిల్లా సరిహద్దుల్లో జిల్లా కేంద్రానికి వచ్చి వెళ్లే వాహనాలను గుర్తించేందుకు ఆటోమేటిక్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది,అందులో భాగంగా జిల్లెళ్ళ వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను ప్రారంభించిన జిల్లా ఎస్పీ. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలో ఇదివరకే నేతన్న చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ వద్ద అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,దానితో పాటుగా జిల్లా సరిహద్దుల్లో (జిల్లెళ్ల,గంబిరావుపేట,రుద్రంగి, కోదురుపాక) ఆధునిక ఆటోమేటిక్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించిన, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ ర్యాష్ డ్రైవింగ్ చేసినా,అనుమానిత వాహనాలు వచ్చిన ఈ ఆటోమేటిక్ సిసి కెమెరాల ద్వారా గుర్తించడాం జరుగుతుందన్నారు. వీటి ఆధారంగా నిబంధనలు ఉల్లఘించిన వాహనాలను,అనుమానిత వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ రామ్మోహన్ ,సిబ్బంది ఉన్నారు.





## బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఎండపల్లి, నవంబర్ 26( ప్రజా తీర్పు ప్రతినిధి)**

ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలంలోని సూరారం నుండి గోపాల్ రావు పేట గ్రామం వరకు బీటీ రోడ్డు,బ్రిడ్జి నిర్మాణానికి పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా సి.ఆర్.ఆర్ గ్రాంట్ కింద మంజూరు కాబడిన 2 కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిధుల మంజూరు కోసం కృషిచేసిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ను సూరారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండారి లచ్చయ్య పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కదార్ల రవికాంత్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఎం.ఎ రెహమాన్, వెల్గటూర్ ఎంపీడీవో, గిర్ధావర్ తోడేటి అన్వేష్, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గోళ్ల తిరుపతి ,డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, కొంగల జగదీశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సోమిశెట్టి రమేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గాజుల విజయ్, మన్నె జితేందర్, పూదరి రమేష్,చెల్పూరి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 26**

బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ దినోత్సవం యొక్క చరిత్రను, దాని యొక్క విశిష్టతను సమావేశానికి హాజరై నటువంటి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులకు వివరించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛను, సమానత్వాన్ని, సోదర భావాన్ని, న్యాయాన్ని సమానంగా అందరికీ అందేలా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన మేరకు రూపొందించ బడిందని, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని మరువలే మని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల నారాయణ, ఏవి రావు, న్యాయవాది అవులూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సులబ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 26**

సింగరేణి సులబ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యజమాన్యం పర్మినెంట్ కార్మికుల సౌకర్యం కొరకు సులబ్ కాంప్లెక్స్ లను నిర్మించిందని. ఈ కాంప్లెక్స్ లను ను శుభ్రం చేయడం కొరకు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు అప్పగించిందని. ఈ సంస్థ సులబ్ కాంప్లెక్స్ లను శుభ్రం చేయడం కొరకు కాంప్లెక్స్ కి ఒక కాంట్రాక్ట్ వర్కర్ ని నియమించిందని. ఈ రకంగా సింగరేణి వ్యాప్తంగా సుమారు రెండు వందల మంది కాంట్రాక్ట్ కార్మికులు సులబ్ కాంప్లెక్స్ లలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్మికులు నిత్యం సులభ్ కాంప్లెక్స్ శుభ్రం చేస్తున్న సందర్భంగా యాసిడ్, పెనాయిల్, బ్లీచింగ్ పౌడర్ వాడుతుంటారు. దుర్గంధం మధ్య జీవిస్తున్న కార్మికుల ఆరోగ్యాలు నిత్యం వాడుతున్న రసాయనాల వల్ల కీడ్ని సంభందిత వ్యాధులు, గుండె జబ్బులు, కంటి చూపు మందగించడం, టైఫాయిడ్ మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులతో ఆరోగ్యాలు చెడిపోయి, వచ్చే వేతనం హాస్పిటల్ ఖర్చులకు సరిపడటం లేదన్నారు. అయినప్పటికి అనేక మంది చలో కార్మికులు అనారోగ్యాలతో చనిపోతున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సులబ్ కార్మికులకు ఈ ఎస్ ఐ వైద్య సౌకర్యం , ఈపీఎఫ్ సౌకర్యం అలాగే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించినట్లు ఐదువేల రూపాయలు బోనస్,హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ద్వారా ప్రమాద బీమా వర్తింపజేయాలని వారు యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు నాయకులు ఆంగోత్ మంగీలాల్, నల్లా రమేష్ పాల్గొన్నారు.



# నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 26**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి,పీడీఏస్ బియ్యం అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సత్వరమే స్పందించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలో పాలుగోన్న జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**



మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు 2024. మన ఊరిలో పనుల జాతర మరియు రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఈజిఎస్ లో రైల్వే ట్రాక్ నుండి బందారం వరకు 1.5 కిలోమీటర్ల మట్టి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అలాగే ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా మంచిగ విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ మల్టి పర్పస్ వర్కర్స్ మరియు ఈజిఎస్ కూలీలనను సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా దినోత్సవం 2024 మన ఊరిలో పనుల జాతర మరియు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయం 11 గంటలకు రాజ్యాంగ పీటికను చదివి వినిపించడం జరిగిందని అలాగే జిల్లాలోని ఎంపికైన అన్ని అమృత్సర్ సరోవర్ సైట్లలో ఈ కార్యక్రమాన్ని పెద్దగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వసతులను పెంచేందుకు ఎంఎన్ఆర్ఇజిఎస్ ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర పనులను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల భాగస్వాములను చేసి నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఉత్తమ సేవలందించిన గ్రామపంచాయతీ వర్కర్స్, 100 రోజులు పని దినాలను పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలను, మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడంలో కృషి చేసిన ఉపాధి హామీ కూలీలను సన్మానించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సెట్విన్ అధికారి అమినా, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, ఉపాధిహామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగం అనేది ఆత్మ వంటిది.

### అధికారులు, ప్రజలు రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశ అభివృద్ధికి పాటుపడాలి....

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 26)**



నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు, ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగం అనేది ఆత్మ వంటిదని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు అనేవి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతల కృషిని కొనియాడారు. ఆనాటి మేధావుల కృషి వల్ల మనకు పటిష్టమైన రాజ్యాంగం లభించిందన్నారు. అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, ప్రజలు రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఏఎంసి చేర్మెన్గా మాకు అవకాశం ఇవండీ,,

### రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రము ప్రమీల అంజిరెడ్డి,,,

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

కాంగ్రెస్ పార్టీలో దశబ్దాల తరబడి పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రము అంజిరెడ్డి అన్నారు, పార్టీ అధికారం ఉన్న లెక్కున పార్టీని నమ్ముకొని ఉన్న ఇప్పుడు పార్టీ అధికారం లోకి రావడం వలన సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమ్మిటి చేర్మెన్ పదవి మా సతీమణి అగు గుర్రము ప్రమీల అంజిరెడ్డి అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ మరియు జిల్లా నాయకులను సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి హరికృష్ణ ఇతర నాయకులను కలసి కోరారు. 1995 నుండి పార్టీలో పని చేస్తున్నాను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా మరి గ్రామ సర్పంచ్ గా మరియు ఎం పి టి సి గా ఆత్మ కమ్మిటి డైరెక్టర్గా 2019లో రూరల్ మండల నుండి జడ్పిటిసిగా పోటీ చేశానని, నేటి వరకు అన్ని గ్రామలా కార్యకర్తలు మరి ప్రజలతొ మమేకమై ఉన్నాను, పార్టీ కష్టకాలంలో పార్టీ బలోపేతం కొరకు కృషి చేశానని, అన్నారు ఈసారి అవకాశం నాకు కల్పించాలని వివరించారు. కానీ పైరావిల్ చేసే వారికీ కాదు, నేటికీ పార్టీ పెద్దలు అట్టారు, పార్టీ కోసం కష్ట పడి పనిచేసేవారికి అవకాశాలు ఇస్తామని అంటారు అవకాశం సిద్దిపేటలో ఈసారి మాకు ఇవ్వండి అని తెలిపారు.





## తాసిల్దార్ని సన్మానించిన యునైటెడ్ బూర్గంపాడు మండల పాస్టర్స్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 26**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల తాసిల్దార్ ఆఫీస్ లో మండల పాస్టర్స్ అందరు కలిసి తాసిల్దార్ ముజీయుద్దీన్ ను సన్మానించడం జరిగినది. పాస్టర్స్ అందరి సమస్యల గురించి ఈ మండలంలో బరెల గ్రౌండ్ మరియు కమ్యూనిటీ హాల్ కొరకు విన్నవించడం జరిగినది. తాసిల్దారు మాట్లాడుతూ మండలంలో ఉన్న పాస్టర్స్ క్రైస్తవుల సమస్యలకు నా పరిధిలో ఉన్నవి పరిష్కరిస్తానని ప్రభుత్వం నుండి ఏవైనా నిధులు వచ్చిన మీకు అవి అందునట్టుగా సహకరిస్తానని తెలియజేసినారు. పాస్టర్స్ అధ్యక్షులు సిహెచ్ జాన్సన్ మాట్లాడుతూ మన మండలంలో ఉన్న క్రైస్తవుల సమస్యలన్నీటికి స్పందించినందుకు అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే జాన్ రాజ్ సెక్రెటరీ కె మహేష్ ట్రెజరర్ ఎం కళ్యాణ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ పి జాన్ మార్క్ జి బాబురావు ఎం ఆడమయ్య జి రాఘవులు పి తి మూతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం,,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

ఈ రోజు తేది రోజున తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఇబ్రహీం నగర్ విద్యార్థులు... మనదేశానికి 1949 నవంబర్ 26న ఆమోదించబడిన భారతరాజ్యాంగానికి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ర్యాలి నిర్వహించడం జరిగింది. దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాలను రాజ్యాంగం మనకు కల్పించిందని విద్యార్థులకు అవగాహణ కల్పిస్తూ చిత్ర లేఖనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించటం జరిగింది.ఇట్టి కార క్రమాన్ని విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం మరియు ఇంచార్జి మేడం రాజశ్రీలత గారి అద్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి...!

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎంతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

**రాజన్న సిరిసిల్ల వేములవాడ నవంబర్ 26 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి.ఎన్.స్వామి):**






జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో వేగవంతంగా పూర్తి చేయాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించినారు.మంగళవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి న్యూఢిల్లీ నుంచి ధాన్యం కొనుగోలు పై ఇతర మంత్రులు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు అంశం పురోగతి పై, త్వరగా కొనుగోలు చేయుటకు తీసుకోవాల్సిన చర్యల రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌర సరఫరాల కమిషనర్ చౌహన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తారు మారు కావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతు పండుగ కార్యక్రమం లోపు రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆయా జిల్లాలలో ధాన్యం కొనుగోలు బాధ్యత ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులు దేనని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో తరుగు, తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని,స్పష్టం చేశారు. 28,29,30 నవంబర్ తేదీలలో నిర్వహించు రైతు పండుగల కార్యక్రమాలకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, ధాన్యం కొనుగోలు నిర్వహణ పై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు, గతంలో లేని విధంగా విధంగా ఈసారి సన్నాలకు బోనస్ చెల్లిస్తున్నామని, దొడ్డు బియ్యం వచ్చి సన్నాలలో కలిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లులకు పంపే సమయంలో ఏ రకం బియ్యం పంపిస్తున్నమో క్లారిటీ ఉండాలని, జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా దృష్టి పెట్టీ అధికారులకు ఇన్చార్జి లుగా బాధ్యతలు అప్పగించి సజావుగా ధాన్యం కొనుగోలు జరపాలని సూచించారు. ధాన్యం సరైన సమయంలో ఇవ్వని మిలర్ల పై అవసరమైతే సివిల్ సప్లై యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యంలో తాలు, తేమ పేరుతో కోత విధించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దొడ్డు రకం బియ్యాన్ని సన్న రకంగా తారుమారు చేసే వారిపై, గతంలో తీసుకున్న ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వకుండా, బ్యాంక్ గ్యారంటీ లు ఇవ్వని మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని, వారి పై స్పష్టత తో ముందుకెళ్లాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ,జిల్లాలో ఇప్పటివరకు 248 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, అందులో 13 సెంటర్ లలో 100% కొనుగోలు పూర్తి చేసుకోవడం జరిగినదని, జిల్లాలో 23,476 మంది రైతుల నుండి 1,47, 305 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయగా అందులో 1,46,691 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం 3,772 సన్న రకం ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ రోజు వరకు 1,02,438 మెట్రిక్ టన్నుల 238 కోట్ల రూపాయలు 1486 మంది రైతులకు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ.శేషాద్రి, డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి ఎస్. ఓ. వసంత లక్ష్మి ,డి సి ఓ రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్

**ఎండపల్లి, నవంబర్ 26 ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ బి.గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగం ఆవశ్యకతను తెలియజేస్తూ,రాజ్యాంగం కూర్పు మరియు అమలు ప్రక్రియలో ఈరోజుకి ఉన్న ప్రాధాన్యతను వివరించి, కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ డాటా ఎంట్రీ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతుందని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. డేటాను త్వరతగతిన సాఫ్ట్ వేర్ లో నిక్షిప్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పత్తి రవీందర్, ఎంపీఓ జక్కుల శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,,**



ఈరోజు ఎన్సాన్ పల్లి లో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా గుర్తు చేసుకుంటూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది నాయకులు మాట్లాడుతూ మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదు భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుడు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి మ ఘన నివాళి అర్పిస్తున్నాము రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా మనమందరం రాజ్యాంగబద్ధమైన అడుగుజాడల్లో నడవాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పూలూరు మల్లేశం, కొలిమి మల్లేశం, చింతమడక యాదగిరి, కడుపు కనకయ్య, బొల్లం శ్రీనివాస్, కడుపు కనకయ్య, కొలిమి మహేష్, దండు కనకయ్య, కడుపు నరేష్, గజ్జలి రమేష్, శేఖర్,పాల్గొన్నారు

## ఆశా వర్కర్లను ఆదుకోండి

### కనీస వేతనాన్ని అమలు చేయించండి

### కేంద్రమంత్రి బండి సంజయ్‌కు ఆశా వర్కర్ల వినతి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 26 )**

తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల(ఆశా) న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రబియా బేగం, దోసపాటి సరితతోపాటు పలువురు నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 18 ఏళ్లుగా ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా పనిచేస్తూ శిశు మరణాలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు అమలు, సర్వే కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ కనీస వేతనం అమలుకాక, ఉద్యోగ భద్రత లేక చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు కూడా లేకపోవడంతో అనారోగ్యం పాలైతే ఆసుపత్రి చికిత్స చేయించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తమ సేవలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెలసరి వేతనం రూ.18 వేలుగా నిర్ణయించి అమలయ్యేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇప్పించాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా 4 సెలవులు ఇవ్వాలని కోరారు. లెప్రసీ, టీబీ కార్యక్రమాలు నిర్వహిస్తే తగిన డబ్బులు చెల్లించేలా సర్క్యులర్ ఇప్పించాలని వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఆశా వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొన్నారు. కనీస వేతనం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీకి సంబంధించి భూసేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 26)**



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజి లో భాగంగా భూసేకరణ పై మంగళవారం సంబంధిత నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పథకంలో భాగంగా భూసేకరణకు సంబంధించి సర్వేను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వివరాలను ఆయా మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా మండల స్థాయిలో రైతుల కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డిసిఎల్ఏ) మోహన్ సింగ్, ఎస్ఈ రవీందర్, ఈఈ అనిల్, డిప్యూటీ ఈఈ నరేష్ కుమార్, ఏఈఈలు మీరాజుద్దీన్, గంగాధర్ లు, తహసీల్దార్లు ప్రవీణ్, శ్రీదేవి, రాజు, మల్లేష్, అజీజ్ ఖాన్, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ 75వ దినోత్సవ వేడుకలు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 26 )**




భారత రాజ్యాంగ 75 వ దినోత్సవ వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా జరిగాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి అనంతరం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి మానకొండూరు శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ , కరీంనగర్ నియోజకవర్గ బాధ్యులు పురుమల్ల శ్రీనివాస్ హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఏర్పడి నేటికీ 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, ఈశాన్య రాష్ట్రాలు సమగ్రంగా, సమైక్యంగా, ప్రజాస్వామ్య యుతంగా ఉన్నాయంటే అది భారత రాజ్యాంగం వల్లే అన్నారు. ప్రజలకు ప్రాథమిక హక్కులు కలుగుతున్నాయి అంటే అది భారత రాజ్యాంగం కల్పించిన ఘనత వల్లే అన్నారు. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రం భారత రాజ్యాంగం పుణ్యమే, భారత రాజ్యాంగాన్ని దళితుడు రాశాడని రాజ్యాంగాన్ని మారుస్తామని కొన్ని దుష్టశక్తులు ప్రజాస్వామ్యం ప్రౌఢవిల్ల కుండా అడ్డుకోవాలని చూస్తున్నాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యం పదిలంగా ఉండాలన్నా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉండాలన్న, అందరం సమైక్యంగా ఉండి పోరాడాలని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులను కుయుక్తులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరివి అరుణ్ కుమార్ బానోతు శ్రావణ్ నాయక్ గడ్డం విలాస్ రెడ్డి మడుపు మోహన్ అబ్దుల్ రహమాన్ వెన్న రాజమల్లయ్య గుండాటి శ్రీనివాస్ రెడ్డి అహమ్మద్ అలీ మొరంపల్లి రమణారెడ్డి కాడే శంకర్ హర్ష మల్లేశం సరిల్ల ప్రసాద్ గంట కళ్యాణి శ్రీనివాస్ సలీముద్దీన్ దండి రవీందర్ కర్ర రాజశేఖర్ దన్ను సింగ్ ఏఱ్రా జీడి రమేష్ షహేన్సా గణపతి మంద మహేష్ కుర్ర పోచయ్య దీకొండ శేఖర్ మాదాసు శ్రీనివాస్ బత్తుల రాజకుమారు వెన్నం రజిత రెడ్డి యనమల మంజుల నూనె గోపాల్ రెడ్డి పర్వత మల్లేశం ఆమెర్ వంగల విద్యాసాగర్ కల్వల రామ్ చందర్ పద్మ హసీనా నాగుల సతీష్ నాగుల శివ కుంభాల రాజకుమార్ స్వప్న శ్రీ కోడూరు పరుశురాములు పోరండ్ల రమేష్ ముల్కల యువన కవిత హాజీ తంగేళ్ల కిరణ్, పరదాల లింగమూర్తి జ్యోతి రెడ్డి తిట్ల ఈశ్వరి గడ్డం హైమద్ కుమ్మెర రవీందర్ రెడ్డి ఇమ్రాన్ గడ్డం శ్రీరామ్ హస్త పురం తిరుమల హస్తపురం రమేష్ సముద్రాల అజయ్ మామిడి సత్యనారాయణ రెడ్డి కీర్తి కుమార్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అధ్యక్ష కార్యదర్శులుగా రాజేందర్ రెడ్డి మాడిశెట్టి గోపాల్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పుబ్యూరో కరీంనగర్ నవంబర్26)**

ఎల్ఐసి కరీంనగర్ డివిజన్ పరిధిలోని భారతీయ మజ్దూర్ సంఘ అనుబంధ సంస్థ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కే రాజేందర్ రెడ్డి, మాడిశెట్టి గోపాల్ లు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ఫిలిం భవన్ లో జరిగిన ఆర్గనైజేషన్ సర్వసభ్య సమావేశంలో రెండేళ్ల పదవీ కాలానికి గాను వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం రవి కిరణ్, ఉపాధ్యక్షులుగా బి రాజయ్య, పి మధునయ్య, జాయింట్ సెక్రటరీలుగా పి అనిల్ కుమార్, పి చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు. సలహాదారులుగా సదాశివరావును ఎన్నుకున్నారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ అఖిలభారత ఉపాధ్యక్షులు హెచ్ ఎస్ రమేష్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి పాటుపడుతూ దేశాభివృద్ధి కోసం పనిచేసే ఏకైక సంస్థ బిఎంఎస్ అని అన్నారు. పెన్షనర్లకు సంబంధించిన అపరిష్కృత సమస్యల కోసం సంస్థ నిరంతరం పని చేస్తుందని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ సికింద్రాబాద్ మెట్రో డివిజన్ల అధ్యక్షులు అశోక్ రావు మాట్లాడుతూ దేశాన్ని, మన విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, కరీంనగర్ పూర్వ ఉమ్మడి జిల్లాల ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ భూపతికి పలువురి పరామర్శ

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 26 )**

లోకసభ మాజీ సభ్యుడు గొట్టెభూపతి సతీమణి గొట్టె శాంతమృతి పట్ల పలువురు రాజకీయ నేతలు, పోలీసు అధికారులు సంతాపం ప్రకటించారు. మంగళవారం రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, మాజీ మంత్రులు సుద్దాల దేవయ్య, జి రాజేషం గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంకమ్మ తోటలోనిగొట్టె భూపతి నివాసానికి వెళ్లి ఆయనను, కుమారుడు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, న్యాయ వాది సుజన్ బాబులను పరామర్శించారు. రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ,కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి శాంత మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఝూర?ండ్ పర్యటనలోనున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,డిల్లీ పర్యటనలోనున్న రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలు ఫోన్‌లో కొట్టే భూపతిని పరామర్శించారు .





## అత్యవసరంగా స్వదేశానికి బయలుదేరిన కోచ్ గౌతం గంభీర్

పెర్త్: భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతం గంభీం ఆస్ట్రేలియా పర్యటన నుంచి ఆకస్మికంగా స్వదేశానికి బయలుదేరారు. కుటుంబసభ్యులతో కలిసి ఇవాళ ఆయన ఇండియాకు రిటర్న్ అయ్యారు. అత్యవసరమైన వ్యక్తిగత కారణాలతో గంభీర్.. స్వదేశానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 6వ తేదీన అడిలైడ్‌లో జరగనున్న రెండవ టెస్టుకు ముందు.. మళ్లీ గంభీర్ జట్టుతో కలవనున్నట్లు బీసీసీఐ వర్గాల ద్వారా వెల్లడైంది. నవంబర్ 30 నుంచి కేన్‌బెరాలో జరగనున్న వార్మప్ మ్యాచ్‌కు దూరం కానున్నారు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో బుమ్రా నేతృత్వంలోని ఇండియన్ జట్టు భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే బుధవారం ఆ జట్టు పెర్త్ నుంచి కేన్‌బెరా బయలుదేరుతుంది. అక్కడ ఆ దేశ ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ఇచ్చే ప్రత్యక విందులో భారత జట్టు క్రికెటర్లు పాల్గొంటారు. ఇక రెండవ టెస్టు మ్యాచ్ డే అండ్ నైట్ గేమ్ కావడంతో.. భారత జట్టు ఆ మ్యాచ్ కన్నా ముందే ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆడనున్నది. రెండో టెస్టు కోసం పింక్ కలర్ కోకాబురా బంతిని వాడనున్నారు.ప్రైమ్ మినిస్టర్స్ లెవన్ జట్టుతో జరిగే మ్యాచ్‌కు భారత్ సిద్ధమైంది.

## ప్రపంచ చెస్ చాంప్ దివిత్
## అండర్-8 చెస్ చాంపియన్‌షిప్




మాంటెసిల్వానో(ఇటలీ): మరో తెలంగాణ ఆణిముత్యం. .ప్రపంచ వేదికపై తళుక్కుమంది. ఇటలీలోని మాంటెసిల్వానో వేదికగా జరిగిన ప్రతిష్మాత్మక ప్రపంచ అండర్-8 చెస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన అదుల్లా దివిత్‌రెడ్డి విజేతగా నిలిచాడు. 1784 ఎలో రేటింగ్ కల్గిన దివిత్ మొత్తం 11 పాయింట్లకు గాను 9 పాయింట్లు దక్కించుకుని పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన ఈ 8 ఏండ్ల చిచ్చరపిడుగు వరుస విజయాలతో ప్రపంచ విజేతగా నిలిచాడు. ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ ముందుకు సాగిన దివిత్ భారత భవిష్యత్ ఆశాకిరణంలా కనిపిస్తున్నాడు. ఇదే టోర్నీలో సాత్విక్ స్వేన్ రజతం సొంతం చేసుకున్నాడు.

# పృథ్వీ షా, శార్దూల్‌ను పట్టించుకోని ఫ్రాంచైజీలు.. కెరీర్ ముగిసినట్టేనా!





రెండ్రోజుల క్రితం జెడ్డా వేదికగా ముగిసిన ఐపీఎల్ వేలంలో 577 మంది క్రికెటర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా వారిలో 182 మందిని ఫ్రాంచైజీలు తీసుకున్నాయి. అమ్ముడుపోని ఆటగాళ్లు 395. వీరిలో భారత్ తరఫున ఆడటమే గాక ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన పలువురు ఆటగాళ్లకు ఈసారి వేలంలో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇందులో ప్రముఖంగా వినిపిస్తున్న పేర్లు పృథ్వీ షా, శార్దూల్ ఠాకూర్, డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, మయాంక్ అగర్వాల్, సర్ఫరాజ్ ఖాన్. వార్నర్ రిటైర్మెంట్ ప్రకటించగా కేన్ మామ, మయాంక్ వంటి వాళ్లు పొట్టి ఫార్మాట్‌కు సరిపోరని ఇప్పటికే స్పష్టమైంది. కానీ అందర్నీ ఆశ్చర్యపరిచింది షా, శార్దూల్‌ను ఫ్రాంచైజీలు పట్టించుకోకపోవడమే. మరి ఈ ముంబైకర్ల కెరీర్ ముగిసినట్టేనా?

### షా.. చేజేతులా!

టాలెంట్‌కు కొదవ లేదు. టెక్నిక్‌కు తిరుగులేదు. దూకుడు కావాల్సినంత ఉంది. అండర్ -16 క్రికెటర్‌గా ఉన్నప్పుడే ఓ డివిజన్ మ్యాచ్‌లో 546 పరుగులు చేస్తే భారత క్రికెట్‌కు మరో సచిన్ దొరికేసినట్టే అన్న ప్రశంసలు. టెక్నిక్, దూకుడులో సెహ్వాగ్‌ను తలపిస్తున్నాడని పొగడ్తలు.. దేశవాళీలో పరుగుల వరద పారించి 2018లో అండర్-19 వరల్డ్ కప్ గెలిపించిన సారథి షా.. భారత క్రికెట్‌లో ఆగమనమే ఓ సంచలనం. ఆ ఏడాది అతడు ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ నమోదు చేయడంతో షా పేరు మార్మోగిపోయింది. ఐపీఎల్‌లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మెరుపులు మెరిపించడంతో ఇక అతడికి తిరుగేలేదన్నారు విమర్శకులు. కానీ ఆ తర్వాత షా కెరీర్ పూర్తిగా గాడి తప్పింది. 2019లో నిషేధ ఉత్ప్రేరకాలు వాడినందుకు గాను అతడిపై 8 నెలల నిషేధం పడింది.ఆ తర్వాత దేశవాళీలలో మళ్లీ నిరూపించుకున్నా తిరిగి జాతీయ జట్టులో చోటు సంపాదించలేకపోయాడు. ఇక 2023లో ముంబైలో ఓ యూట్యూబర్‌తో సెల్ఫీ వివాదం షా కెరీర్‌ను మరింత అధమ స్థాయికి దిగజార్చింది. 2023 ఐపీఎల్‌లో 106 రన్స్ మాత్రమే చేసిన అతడు.. గత సీజన్‌లో 8 మ్యాచ్‌లలో 198 పరుగులు మాత్రమే చేశాడు. పేలవ ఫామ్, వివాదాలకు తోడు క్రమశిక్షణారాహిత్యం షాను నిండా ముంచింది. ఈ ఏడాది రంజీ సీజన్‌కు ముందు ఫిట్‌నెస్ (అధిక బరువు కారణంగా) లేదని ముంబై రంజీ జట్టులో చోటు కోల్పోయిన షాను వేలంలో (కనీస ధర రూ. 75 లక్షలు) కొనుగోలు చేయడానికి ఒక్కటంటే ఒక్క ఫ్రాంచైజీ ముందుకు రాలేదు. ఒకప్పుడు మరో సచిన్ అవుతాడనుకున్న ఈ 25 ఏండ్ల ముంబై కుర్రాడు.. మరో కాంబ్లి అయ్యే ప్రమాదంలో ఉన్నాడని, ఇకనైనా మేలుకోకుంటే భారత క్రికెట్‌లో అతడి కథ ముగిసినట్టేనని హెచ్చరించేవాళ్లూ లేకపోలేదు.

### 'ఇంపాక్ట్ ప్లేయర్' శార్దూల్‌ను ముంచిందా?

షాతో పాటు వేలంలో శార్దూల్ అమ్ముడవకపోవడమూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. 2022 వేలంలో ఈ ముంబై పేస్ ఆల్‌రౌండర్‌పై ఢిల్లీ ఏకంగా రూ. 10.75 కోట్లు వెచ్చించింది. 2023లో చెన్నై గూటికి వెళ్లిన అతడిని ఆ ఫ్రాంచైజీ రూ. 4 కోట్లకు సొంతం చేసుకుంది. ఈ ఏడాది రూ. 2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన శార్దూల్ అన్‌సోల్డ్‌గా మిగిలాడు. 33 ఏండ్ల ఈ ముంబైకర్ గత మూడు సీజన్లుగా వహ్వా అనిపించే ప్రదర్శన చేయకపోవడం ఒక కారణం కాగా బీసీసీఐ తీసుకొచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన అతడిని దెబ్బకొట్టిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

చాలా ఫ్రాంచైజీలు ఈ నిబంధనను అడ్డుపెట్టుకుని సిక్సర్లు బాదే బ్యాటర్‌ను, వికెట్లు తీసే బౌలర్‌ను చాకచక్యంగా ఉపయోగించుకుంటున్నాయి. ఆల్‌రౌండర్లకు ఈ నిబంధన శరాఘాతమైందని కొంతకాలంగా వాదనలు వినిపిస్తుండగా తాజా వేలంలో అది నిజమేనని తేలింది. డారిల్ మిచెల్, మోయిన్ అలీ వంటివాళ్లపై ఫ్రాంచైజీలు శీతకన్ను వేశాయి. యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఒకదశలో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడానికి ముందుకురాలేదు.

## ఢిల్లీతో నా ప్రయాణం ప్రత్యేకం



ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన ప్రయాణం ఎంతో ప్రత్యేకమని వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ పేర్కొన్నాడు. తన మాజీ ఫ్రాంచైజీ, అభిమానులను ఉద్దేశిస్తూ సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. 'ఢిల్లీ క్యాపిటల్స్‌తో నా ప్రయాణం ఎంతో ప్రత్యేకం. టీనేజర్‌గా ఇక్కడకు వచ్చి ఎంతో నేర్చుకున్నాను. అది నా అభివృద్ధికి ఎంతగానో తోడ్పడింది. ఇక్కడ నాకు ఎన్నో అపురూపమైన క్షణాలున్నాయి. నా జీవితంలో అత్యంత క్లిష్ట సమయంలో అభిమానులు నాకు అండగా నిలిచారు. నేనెక్కడున్నా ఆ ప్రేమాభిమానాలు నా హృదయంలో పదిలంగా ఉంటాయి. మైదానంలో మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేసేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. నాకు అండగా ఉండి నా ప్రయాణాన్ని ఎంతో ప్రత్యేకంగా మలిచినందుకు కృతజ్ఞతలు' అని అతడు రాసు కొచ్చాడు.

### మళ్లీ కలుస్తాం: పార్థ్ జిందాల్

పంత్ పోస్ట్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) సహ యజమాని పార్థ్ జిందాల్ స్పందించాడు. ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'రిషభ్.. నువ్వు ఎప్పటికీ నా సోదరుడితో సమానం. నువ్వు ఢిల్లీని వదిలివెళ్లడం బాధగా ఉండటమే గాక నన్ను తీవ్రంగా కలిచివేసింది. నువ్వెప్పుడూ డీసీతోనే ఉంటావు. మనం త్వరలోనే మళ్లీ కలుస్తామని నేను ఆశిస్తున్నా' అని పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్‌కు పంత్ కూడా 'థ్యాంక్యూ భయ్యా..' అని రిట్కప్లై ఇచ్చాడు.

## ఈనెల 29న ఐసీసీ సమావేశం

వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనున్న చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలపై నెలకొన్న సందిగ్ధతను తొలిగించేందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) శుక్రవారం సమావేశమవనుంది. వర్చువల్‌గా జరుగబోయే ఈ సమావేశంలో ప్రధానంగా షెడ్యూల్‌పైనే వాడివేడి చర్చ జరిగే అవకాశమున్నట్టు ఐసీసీ వర్గాలు చెబుతున్నాయి.



## సినీ ఇండస్ట్రీని దుల్లగొడుతున్న మీనాక్షి చౌదరి..

చిన్న సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేసిన స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేస్తున్నారు యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి. ఆల్రెడీ సూపర్ స్టార్ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన ఈ భామ.. ఇప్పుడు వరుసగా సీనియర్ హీరోల సినిమాల్లో నటిస్తూ కెరీర్‌లో స్పీడు పెంచారు. చిన్న సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేసిన స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేస్తున్నారు యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి. ఆల్రెడీ సూపర్ స్టార్ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన ఈ భామ.. ఇప్పుడు వరుసగా సీనియర్ హీరోల సినిమాల్లో నటిస్తూ కెరీర్‌లో స్పీడు పెంచారు. గుంటూరు కారం సినిమాలో కీలక పాత్రలో నటించిన మీనాక్షి చౌదరి, ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ విషయంలో ఫుల్ క్లారిటీతో ఉన్నారు. చిన్న సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేసినా... ఇప్పుడు టాప్ హీరోలతో జోడి కడుతూ స్టార్ లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ప్రజెంట్ టాలీవుడ్లో ఫుల్ బిజీగా ఉన్నారు మీనాక్షి చౌదరి. ఆల్రెడీ రవితేజ లాంటి సీనియర్ స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్న ఈ బ్యూటీ, వరుసగా సీనియర్ స్టార్స్‌తో సినిమాలు చేస్తున్నారు.




## బాలయ్యతో వన్స్‌మోర్.. అన్‌స్టాపబుల్‌లో శ్రీలీల..

నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా వ్యవహరిస్తోన్న 'అన్ స్టాపబుల్' ఆడియెన్స్ కు మస్త్ ఎంటర్ టైన్మెంట్ అందిస్తోంది. ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోన్న ఇప్పటికే ఈ టాక్ షోకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు విచ్చేశారు. తమ పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించి చాలా మందికి తెలియని పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇక అన్ స్టాపబుల్ నాలుగో సీజన్ కూడా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సీజన్ లో ఇప్పటికే నాలుగు ఎపిసోడ్స్ పూర్తయ్యాయి. మొదటి ఎపిసోడ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, రెండో ఎపిసోడ్‌కు మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, మూడో ఎపిసోడ్‌కు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, నాలుగో ఎపిసోడ్ కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అతిథులుగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్స్ కు ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ముఖ్యంగా అల్లు అర్జున్ ఎపిసోడ్ కు అయితే రికార్డు స్థాయిలో వ్యూస్ వచ్చాయి. దీంతో అన్ స్టాపబుల్ సీజన్ 4 ఐదో ఎపిసోడ్ కు ఎవరు గెస్ట్ లుగా రానున్నారోనని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడీ నిరీక్షణకు తెరపడింది.

# ఒకవైపు నాగచైతన్య పెళ్లి.. మరో వైపు అఖిల్ నిశ్చితార్థం

ఒకవైపు నాగచైతన్య పెళ్లికి సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతుండగా.. మరోవైపు అఖిల్ నిశ్చితార్థం కూడా అయినట్లుగా ఎక్స్ ద్వారా కింగ్ నాగ్ షాకిచ్చారు. చైతూ-శోభితల నిశ్చితార్థానికి సంబంధించి ఫస్ట్ అధికారికంగా ప్రకటించింది కూడా కింగ్ నాగార్జునే. ఇక రెండో కుమారుడు అఖిల్ విషయంలోనూ నాగ్ ఎంతో బాధని అనుభవించారు. నిశ్చితార్థం పూర్తయిన తర్వాత అఖిల్ పెళ్లి అనూహ్యంగా ఆగిపోయిన విషయం తెలిసిందే. అప్పటి నుండి అఖిల్ విషయంలో నాగార్జున చాలా వర్రీ అవుతున్నారు. ఇప్పుడిక ఆ వర్రీ కూడా లేదు. ఎందుకంటే, తాజాగా కింగ్ నాగార్జునే తన చిన్న కుమారుడు అఖిల్ అక్కినేని నిశ్చితార్థం కూడా పూర్తయిందంటూ అధికారికంగా ఎక్స్ వేదికగా తెలిపారు. జైనాబ్ రావ్జీ తో అఖిల్ అక్కినేని నిశ్చితార్థం అయినట్లుగా కింగ్ నాగార్జున ప్రకటించారు. జైనాబ్‌ని మా కుటుంబంలోకి ఆహ్వానించడం సంతోషం.. యువ జంటను అభినందించడానికి మాతో చేరండి. వారి ప్రేమకు, ఆనందానికి మీ ఆశీస్సులు కావాలని కోరుకుంటున్నానని ఎక్స్‌లో పోస్ట్ చేశారు నాగార్జున. అంతేకాదు, కాబోయే నూతన జంట ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు.





Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020